## 369వ అధ్యాయం

# ٣٦٩ - بَابُ مَا يَقُولُهُ وَيَفْعَلُهُ مَنِ ارْتَكَبَ مَنْهِيّاً عَنْهُ

# నిషిద్ధ విషయాలకు పాల్పడినవాడు పాప నిష్కృతి కోసం ఏం చేయాలి? ఏం పఠించాలి

قَالَ اللهُ تَعَالَى: ﴿ وَإِمَّا يَنزَغَنَّكَ مِنَ الشَّيْطَٰنِ نَزْغٌ فَاسْتَعِذْ بِاللَّهِ ﴾ [فصلت: ٣٦]. وَقَالَ تَعَالَى: ﴿ إِنَّ الَّذِينَ اتَّقَوْا إِذَا مَسَّهُمْ طَٰٓئِفٌ مِّنَ الشَّيْطَٰنِ تَذَكَّرُوا فَإِذَا هُم مُّبْصِرُونَ ﴾ [الأعراف: ٢٠١]. وَقَالَ تَعَالَى: ﴿ وَالَّذِينَ إِذَا فَعَلُوا فَٰحِشَةً أَوْ ظَلَمُوا أَنفُسَهُمْ ذَكَرُوا اللَّهَ فَاسْتَغْفَرُوا لِذُنُوبِهِمْ وَمَن يَغْفِرُ الذُّنُوبَ إِلَّا اللَّهُ وَلَمْ يُصِرُّوا عَلَىٰ مَا فَعَلُوا وَهُمْ يَعْلَمُونَ ﴿١٣٥﴾ أُولَٰٓئِكَ جَزَآؤُهُم مَّغْفِرَةٌ مِّن رَّبِّهِمْ وَجَنَّٰتٌ تَجْرِي مِن تَحْتِهَا الْأَنْهَٰرُ خَٰلِدِينَ فِيهَا وَنِعْمَ أَجْرُ الْعَٰمِلِينَ ﴾ [آل عمران: ١٣٥، ١٣٦]. وَقَالَ تَعَالَى: ﴿ وَتُوبُوا إِلَى اللَّهِ جَمِيعًا أَيُّهَ الْمُؤْمِنُونَ لَعَلَّكُمْ تُفْلِحُونَ ﴾ [النور: ٣١].

దివ్యఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

“ఒకవేళ నీకు షైతాన్ నుండి ఏదయినా దుష్ప్రేరణ కలిగితే అప్పుడు అల్లాహ్ శరణు వేడుకో. ఆయన అన్నీ వినే వాడూ, అన్నీ ఎరిగినవాడూను.”
*(హామీమ్ అస్సజ్దా లేక ఫుస్సిలత్: 36)*

“వాస్తవానికి భయభక్తులు కలవారి స్థితి ఇలా ఉంటుంది. ఎప్పుడైనా షైతాను ప్రభావం వల్ల వారికి ఏదైనా చెడు ఆలోచన తట్టిన ప్పటికీ, వారు తక్షణం అప్రమత్తులవుతారు. తరువాత వారు అవలంబించవలసిన సరైన మార్గం ఏమిటో వారికి స్పష్టంగా కనిపి స్తుంది.” *(ఆరాఫ్: 201)*

“సజ్జనుల స్థితి ఎలా ఉంటుందంటే, ఎప్పు డైనా ఏదయినా అశ్లీల కార్యం వారివల్ల జరిగిపోతే లేదా ఏదైనా పాపం చేసి, వారు తమ ఆత్మలకు అన్యాయం చేసుకున్న ట్లయితే, వెంటనే వారికి అల్లాహ్ జ్ఞాపకం వస్తాడు. అప్పుడు వారు ఆయనను తమ తప్పులు క్షమించు అని వేడుకుంటారు- ఎందుకంటే అల్లాహ్ తప్ప పాపాలను క్షమిం చగలిగేవాడు ఎవడున్నాడని- వారు తాము

చేసిన తప్పులను గురించి మొండివాదం చెయ్యరు. అలాంటి వారికి తమ ప్రభువు వద్ద లభించే ప్రతిఫలం ఏమిటంటే, ఆయన వారిని క్షమిస్తాడు. క్రింద సెలయేళ్లు ప్రవహించే ఉద్యానవనాలలోకి వారిని ప్రవేశింపజేస్తాడు. వారు అక్కడ శాశ్వతంగా ఉంటారు. మంచిపనులు చేసే వారికి ఎంత చక్కని ప్రతిఫలం!" *(ఆలి ఇమ్రాన్: 135,136)*

"విశ్వసించిన ప్రజలారా! మీరంతా కలిసి అల్లాహ్ వైపునకు మరలి క్షమాభిక్షను వేడుకోండి. మీకు సాఫల్యం కలగవచ్చు."
*(నూర్: 31)*

## ముఖ్యాంశాలు

మనిషన్న తర్వాత అతని వల్ల తప్పులు జరగకుండా ఉండవు. అది మానవ సహజం. అయితే తప్పు చేసిన తర్వాత మొండివాదనలు చేయడం, చేసిన తప్పుని ఉద్దేశ్యపూర్వకంగా మళ్ళీమళ్ళీ చేయటం మాత్రం సమంజసం కాదు. దేవుని మీద విశ్వాసం కలిగివున్న మనుషులు తమవల్ల తప్పు జరిగిపోతే వెంటనే అందుకు పశ్చాత్తాపం చెంది దైవసన్నిధిలో క్షమాభిక్ష వేడుకుంటారు.

١٨٠٩ - وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْه عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «مَنْ حَلَفَ فَقَالَ فِي حَلِفِهِ: بِاللَّاتِ وَالْعُزَّى، فَلْيَقُلْ: لا إِلٰهَ إِلَّا اللهُ، وَمَنْ قَالَ لِصَاحِبِهِ: تَعَالَ أُقَامِرْكَ فَلْيَتَصَدَّقْ». متفقٌ عليه.

1809. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: 'లాత్, ఉజ్జా (దేవుళ్ళ) మీద ఒట్టు' అని ప్రమాణం చేసినవాడు వెంటనే 'లా ఇలాహ ఇల్లల్లాహ్' పఠించాలి. అలాగే తన మిత్రునితో, "జూదం ఆడుకుందాం... రా" అన్నవాడు దానధర్మాలు చేయాలి.

*(బుఖారీ-ముస్లిం)*

*(సహీహ్ బుఖారీలోని తఫ్సీర్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఐమాన్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

లాత్, ఉజ్జాలనేవి అరబ్బుల దేవతా విగ్రహాలు. వీటి మీదగాని మరే ఇతర విగ్రహం మీదగాని లేక దైవేతరుల్లో ఎవరిమీదనయినా గాని ప్రమాణం చేస్తే అది షిర్క్ (బహుదైవారాధన) అవుతుంది. ఒకవేళ ఎవరైనా ఆ విధంగా దేవేతరుల మీద ప్రమాణం చేస్తే వారు వెంటనే 'లా ఇలాహ ఇల్లల్లాహ్' కలిమా పఠించి సరిక్రొత్తగా విశ్వాసం స్వీకరించాలి. మరో విషయం ఏమిటంటే సత్కార్యాల వల్ల పాపకార్యాలు తొలగిపోతాయి. కనుక మనిషి తెలిసో తెలియకో పాపం చేస్తే దాని నిష్కృతి కోసం అతను దైవసన్నిధిలో పశ్చాత్తాప హృదయంతో క్షమాపణలు వేడుకొని స్తోమత మేరకు దానధర్మాలు చేయాలి.